# విద్యాలయాల్లో బతుకమ్మ సంబురాలు





రామడుగు : గోపాల్‌రావుపేట బతుకమ్మ సంబురాల్లో ఎంఈవో, ఉపాధ్యాయులు, చొప్పదండి: వీణాధరి పాఠశాలలో బతుకమ్మ వేడుకలో పాల్గొన్న విద్యార్థినులు

రామడుగు, అక్టోబర్12 : తెలంగాణ ఆడ పడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బతుకమ్మ సంబురాలను మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. గోపాల్‌రావుపేట ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ పాల్గొని విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ ఆడారు. స్థానిక ప్రాథమిక పాఠశాలతో పాటు గుండి, రామడుగు, వెదిర, వెలిచాల, రుద్రారం, దేశ రాజ్‌పల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, కోనరావుపేట కేజీబీవీ, మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థినులు రంగు రంగు పూలతో బతుకమ్మలను పేర్చి, నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ ఆడారు. మండల కేంద్రంలోని విన్నర్స్ విద్యాలయంలో నిర్వ హించిన సర్పంచ్ పంజాల ప్రమీల- జగన్ మోహన్‌గౌడ్ పాల్గొన్నారు. ఆయా కార్యక్ర మాల్లో ఎస్ఎంసీ చైర్మన్ బుర్ర సాయిలు గౌడ్, ఉపాధ్యాయులు శైలజ, మంజుశ్రీ, మంజుల, రత్నప్రభ, అస్గర్‌అలీ, సత్యనారా యణరెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్, జలపతి రెడ్డి, గంగ, చంద్రశేఖర్, శ్రీదేవి, జ్యోతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**చొప్పదండిలో..**

చొప్పదండి, అక్టోబర్ 12:పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు సంప్రదాయ దుస్తులతో హాజరై కోలాటాలతో బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. కర స్పాండెంట్ శ్రీనివాస్, హెచ్ఎం, ఉపాధ్యా యులు శైలజ, సీమ తబస్సుం, సరిత, కవిత, దీపిక, సాహితి, అనూష, లావణ్య, సుప్రియ, సువర్ణ, సౌమ్య, తేజ, లక్ష్మీమాల, ఆంజనేయులు, మల్లేశం, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, సత్యనారాయణ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. చొప్పదండి పట్టణంలోని ఆకాష్ పబ్లిక్ స్కూల్, సిద్దార్థ పాఠశాలలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఆకాష్ పబ్లిక్ స్కూల్లో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, కౌన్సిలర్ నలుమాచు జ్యోతి, సిద్ధార్థ పాఠశాలలో విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**గంగాధరలో..**

గంగాధర, అక్టోబర్ 12 : మండలంలోని ఒద్యారం, తాడిజెర్రి, రంగరావుపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యా యులు బతుకమ్మ ఆడారు. తాడిజెర్రి, రంగ రావుపల్లి పాఠశాలల్లో ఎంపీడీవో మల్హోత్ర విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. హెచ్ఎం ఏనుగు ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గంగాధర: ఒద్యారం పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు



చొప్పదండి: ఆకాష్ పబ్లిక్ స్కూల్లో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, కౌన్సిలర్ నలుమాచు జ్యోతి

## తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలి

చొప్పదండి, అక్టోబర్ 12: ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో పోలీసులు తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ గోపి, సీపీ సుబ్బారాయుడు పోలీసులను ఆదేశించారు. మండలం లోని ఆర్నకొండ శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును గురు వారం కలెక్టర్, సీపీ సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ రవీం దర్, ఎస్ఐ ఉపేంద్రచారికి పలు సుచనలు చేశారు. అనుమానాస్ప దంగా ఉన్న వాహనాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

గంగాధర, అక్టోబర్ 12 : ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎంపీడీవో ఎన్ఆర్ మల్హోత్రా సూచించారు. గురు వారం గర్శకుర్తి గ్రామాన్ని సందర్శించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు తీరును పరిశీలించారు. గ్రామంలో రాజకీయ పార్టీలకు సంబంధించి ఫ్లెక్సీలు, గోడలపై రాతలను తొలగించాలని సిబ్బం దికి సూచించారు. ఇక్కడ గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికల నిబంధనలు అమలు

గంగాధర, అక్టోబర్ 12 : ఎన్నికల వేళ గ్రామాల్లో కోడ్ ఆఫ్ కండక్ట్‌ను అమలు చేసే పనిలో పడ్డారు అధికారులు. మండలం లోని వివిధ గ్రామాల్లో రాజకీయాల నాయకుల ఫ్లెక్సీలను తొలగిం చారు. గోడలపై, ఇతర ప్రదేశాల్లో రాజకీయాలకు సంబంధించిన రాతలను చెరిపివేశారు. అధికారిక కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాలపై పేపర్లు అతికించారు.

## బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడికి పరామర్శ

రామడుగు, అక్టోబర్12 : వెంకట్రావుపల్లి అనుబంధ గ్రామం కిష్టంపల్లి బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు జిల్లెల్ల సత్తయ్య తల్లి లస్మమ్మ(80) ఇటీవల మృతి చెందారు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వర రావు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పరామర్శించారు. ఇక్కడ మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ వొంటెల మురళీకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ చింతపంటి అంజయ్య తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌తోనే యాదవులకు గుర్తింపు

తెలంగాణచౌక్, అక్టోబర్ 12: భారత్ రాష్ట్రీయ సమితి పాలనలోనే యాదవులకు గుర్తింపు లభిస్తున్నదని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు నాగారపు సత్యనారాయణ యాదవ్ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్ భవనంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి గురువారం ఆయన మాట్లాడారు. యాదవ సంఘానికి రూ. 10 లక్షలు కేటాయించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కమార్, రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌కు యాదవ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేకే శేఖర్‌యాదవ్, ఉపాధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా నాగారపు సత్యనారాయణను రాష్ట్ర కమిటీ నియమించిదన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు శ్రీహరి, రమేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో కంటి పరీక్షలు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 12 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల(సైన్స్)ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో లో వాసన్ ఐ కేర్ వారు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఎండీ సావర్కర్ విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మధుమోహన్‌రావు మాట్లాడుతూ, కంటి సమస్యలున్న విద్యార్థులను గుర్తించి హాస్పిటల్‌కు పంపించామన్నారు. కార్యక్రమంలో వాసన్ ఐ కేర్ సిబ్బంది అజయ్, కంటి పరీక్షల నిపుణుడు ఆకాష్, కళాశాల అధ్యాపకులు కేదారేశ్వర్, శ్రీనివాస్, స్వర్ణకుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నేవూరి ప్రేమ్‌సాగర్, డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

చొప్పదండి, అక్టోబర్12: మండలంలోని చాకుంట ఎక్స్‌రోడ్ వద్ద ద్విచక్రవాహనంపై అక్ర మంగా తరలిస్తున్న గంజాయిని ఎస్ఐ ఉపేంద్ర చారి పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం .. బుధవారం సాయంత్రం పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఇద్దరు యువకులు బైక్‌పై అనుమానాస్పదంగా కనిపించగా, వారి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా కేజీ డ్రై గంజాయి దొరి కింది. వారిని విచారించగా కొలిమికుంట గ్రామా నికి చెందిన మాచర్ల అఖిల్, వడ్లూరి వికాస్‌గా గుర్తించారు. వీరు ఫకీర్ పేటకు చెందిన కడప వంశీ నుంచి గంజాయిని కొనుగోలు చేసి ఇతరు లకు అమ్మి డబ్బు సంపాదిస్తున్నామని తెలిపారు. అఖిల్, వికాస్‌ను అదుపులోకి తీసుకొని డిప్యూటీ తహసీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించి, రిమాండ్‌కు తరలించారు. గంజాయి సరఫరా చేస్తున్న వంశీ పరారీలో ఉన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ లో నలుగురికి జైలు

రాంనగర్, అక్టోబర్ 12: కరీంనగర్ కమిషన రేట్ పరిధిలో ఇటీవల డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబ డిన నలుగురికి జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. కరీంనగర్ పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన 20 మంది ని కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు కరీం నగర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా లింగంపెల్లి రమేశ్, పురుషోత్తం కనకరా జుకు 5 రోజులు జైలు శిక్ష, జరిమానా విధించారు. మరో ఇద్దరికి 3 రోజుల జైలు, జరిమానా విధిం చారు. మిగతా 16 మందికి రూ.26 వేల జరి మానా విధించారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

కార్పొరేషన్, అక్టోబర్ 12: కరీంనగర్‌లో వివిధ ప్రాజెక్టుల కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. గురు వారం నగరపాలక సంస్థ ద్వారా చేపట్టిన మల్టిపర్పస్ పార్కు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, కమాండ్ కంట్రోల్ తదితర అభివృద్ధి పను లను పరిశీలించారు. హరితహారంలో అభివృద్ధి చేసిన పట్టణ ప్రకృతి వనాలను సందర్శించి, వివిధ అభివృద్ధి ప్రాజెక్టు పనుల వేగవంతంపై అధికారులు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, కమాండ్ కంట్రోల్ సిస్టమ్ పనులను గడు వులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రకృతి వనాలు, చిట్టడవులు, అవెన్యూ ప్లాంటేషన్‌ను సంరక్షించాలన్నారు. ఇంజ నీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**కమిషనర్ ను కలిసిన బీసీ సంఘం నాయకులు**

తెలంగాణచౌక్,అక్టోబర్12: నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ బోనగిరి శ్రీనివాస్‌ను గురువారం పూలే బీసీ సంఘం నాయకులు గురువారం కమిషన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న, జిల్లా అధ్యక్షుడు కోటేశ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సమాజ హితాన్ని కోరేదే సాహిత్యం

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 12 : సమాజ హితాన్ని కోరేదే సాహి త్యమని, వృత్తిపరంగా ఆటో డ్రైవర్ అయిన మహ్మద్ ఖాలీద్ ప్రవృ త్తిగా రచనా వ్యాసంగాన్ని ఎంచుకోవడం అభినందనీయమని మామిండ్ల చంద్ర శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో కవి మహ్మద్ ఖాలీద్ రచించిన 'మనమంతా ఒక్కటే' కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. సామాజిక చింతన, జాతీయ భావం ఖాలీద్ కవితలో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. భవానీ సాహిత్య వేదిక అధ్యక్షుడు వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న డాక్టర్ కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ సమసమాజ స్థాపనలో కవిత్వానిదే కీలక పాత్ర అన్నారు. ఇక్కడ సాహితీ గౌతమి అధ్యక్షుడు నంది శ్రీని వాస్, తడిగొప్పుల కుమారస్వామి, అన్నాడి గజేందర్ రెడ్డి, ప్రేంసాగర్‌రావు, బొమ్మకంటి కిషన్, నగునూరి రాజన్న, దామర కుంట శంకరయ్య, దొమ్మాటి శంకర్, యోగా సంపత్ కుమార్, ఎంఏ బేగ్, బూర్ల వెంకటేశ్వర్లు, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఆలయ రాజగోపురానికి తలుపుల విరాళం

చొప్పదండి, అక్టోబర్12: మండలకేంద్రం లోని శివభక్త మార్కండేయ దేవాలయం రాజ గోపురానికి కొత్తపల్లి కి చెందిన సిరిపురం కన కవ్వ -రామయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు సిరిపురం రాజేందర్- రమాదేవి, కుటుంబ సభ్యులు రూ. 4 లక్షల విలువైన తలుపులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఇప్పనపల్లి సాంబయ్య మాట్లా డుతూ సిరిపురం కుటుంబసభ్యులకు స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. కార్యక్ర మంలో పురపాలక సంఘం ఉపాధ్యక్షురాలు ఇప్పనపల్లి విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ ఎలిగేటి తిరుపతి, భక్తమార్కండేయ దేవాలయం యువ జన సంఘం అధ్యక్షుడు బోగ హరికిషన్, ఎనగం దుల మల్లేశం, సిరిపురం తిరుపతి, అడిగొప్పుల రాజేశం, సిరిపురం మల్లేశం, చంద్రశేఖర్, సిరి పురం లింగమూర్తి, ఆంజనేయులు, స్వర్గం శ్రీని వాస్, సిరిపురం తిరుపతి, రాంప్రసాద్, సత్యనా రాయణ, వల్లాల తిరుపతి ,కోడూరి వేణు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ రాజగోపురానికి తలుపులను అందజేస్తున్న సిరిపురం రాజేందర్-రమాదేవి దంపతులు